

## 'మిట్స్' ప్రిన్సిపల్‌కు బెస్ట్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అనంతపురం జెఎన్‌టియు నుంచి బెస్ట్ ప్రిన్సిపల్-2023 అవార్డును అందుకున్నారు. అనంతపురంలోని యూనివర్సిటీలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మిట్స్ కళాశాల ఎన్‌బిఎ, నాక్ ఎగ్రేడ్, పరిశో ధనలు, రీసెర్చ్ ఫండింగ్, విద్యార్థుల ప్రతిభ, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని తన ప్రతిభను గుర్తించి అవార్డును ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. యువరాజ్‌ను కళాశాల డైరెక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న యువరాజ్

# అంగన్వాడీల నిరవధిక సమ్మె ఉధృతం

**దద్దరిల్లిన సిడిపిఒ కార్యాలయాలు - సిపిఎం, టిడిపి, కాంగ్రెస్, జనసేన ప్రజా సంఘాల మద్దతు**

**సమస్యలు పరిష్కరించే వరకూ ఆందోళన - నిరసనలో పలువురు నాయకులు**

**తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియులతో పాటు సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రైల్వేకోడూరులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మద్దతు తెలియజేశారు. వారి మద్దతుతో అంగన్వాడీల సమ్మె మరింత ఉధృత రూపం దాల్చుతోంది. కార్యకర్తలు, ఆయాలు ఎక్కడికక్కడ కార్యాలయాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.**



మదనపల్లె : సమ్మెకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-రాయచోటి

అంగన్వాడీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే సమస్యలు పరిష్కా రమయ్యే వరకూ సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం సమ్మెను అణిచివేయాలని చూస్తే పోరాటాలు ఉధృతం చేస్తామని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.భాగ్యలక్ష్మి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజైన బుధవారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు, ఎఐటియుసి అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు బైఠాయించి నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు వర్కర్లు తమ న్యాయమైన కోరికల సాధన కోసం చేస్తున్న సమ్మెను కొందరు అధికారులు నాయకులు చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. రాయచోటి పట్టణంలో అంగన్వాడీ ప్రాజెక్టు, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వవలసిన మధ్యాహ్న భోజన పథకం బిల్లులను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ ఉండడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసరాలు సరుకులు, కూరగాయల ధరలు వంట గ్యాస్ ధర పెరిగి పంట ఏజెన్సీ చేయడం బాగా ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు సత్య ఏమిటో చూపిస్తామన్నారు. గతంలో ఓ మాజీ ముఖ్యమంత్రి అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యం చేయడంతో ఆయనకు గుణపాఠం చెప్పి ఇంటికి పరిమితం చేశామన్నారు. తర్వాత ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచి కార్యకర్తల న్యాయమైన కోరికలు తీర్చడం జరిగిందన్నారు. ఇప్పటి ప్రభుత్వంలోని పెద్దలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు తమ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయమైన కోరికలు తీరుస్తామని ప్రయత్నాలు పెంచుతామని వయోపరిమిత కూడా పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ నాలుగున్నర సంవత్సరకాలం పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న పాపాన పోలేదన్నారు. న్యాయమైన కోరికల సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు చలో విజయవాడ కార్యక్రమం చేపడితే అక్కడ బోధించడం దుర్మార్గంగా ప్లాటి చార్జి చేయించడం చొక్కిలాటకు గురిచేయడం పోలీస్ స్టేషన్లో వేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బులు ఇవ్వాలని, అలాగే అంగన్వాడీ సెంటర్లో అభ్యభవనాల్లో కొనసాగుతున్నడంతో వాటి కూడా నెలలకాలంగా చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు ఖాళీ చేయాలంటూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తమ న్యాయమైన కోరికలు తీర్చకపోతే ఎన్ని రోజులైనా పోరాటాలకు సిద్ధమని హెచ్చరించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్లు ఇవ్వాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లగా మార్చాలని వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న సెంటర్ అధ్యయనం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు సిద్ధమ్మ, జిల్లా కోశాధికారి బంగారు పాప, ఉపాధ్యక్షులు ఖాజాబీ, అంగన్వాడీ టీచర్లు నాగమణి, అరుణ, విజయ, పద్మజ, కవిత, అంజలి, శైలజా, రెడ్డమ్మ, సుమలత, భూదేవి, అశ్వని దేవి పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

### మదనపల్లెలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మద్దతు

**మదనపల్లె:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు మధురవాణి, రాజేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు మదనపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్ బాషా సంఘీభావం తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తోందని తెలిపారు. అనంతరం జనసేన నాయకులు, దారం అనిత, రమాంజులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సభ్యులు విజయ, గీత, భాగ్యమ్మ, సుబ్బలక్ష్మి, అకీరునిషా, గంగ, శైలజ సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పీలేరు:** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు రెడ్డమ్మ, శారద అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కె.వి పల్లి, కలకడ మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. **బి.కొత్తకోట :** తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీల నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకున్నాయి. నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమ్మెకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఫర్వీన్ తాజ్, సిపిఐ నాయకులు సలీం, వేణుగోపాల్ రెడ్డి, రఘునాథ్ ఇతర నాయకులు మద్దతు తెలిపారు. **వాల్మీకిపురం:** అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు గత రెండు రోజులుగా వివిధ సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలపై స్పందించి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :**అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు సమ్మె కొనసాగిస్తామని సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షులు సుకుమారి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఓబులమ్మ సెక్టార్ లీడర్లు శిరీష, రుక్మిణి, నాగమణి, వెంకటసుబ్బమ్మ, శ్రీవాణి, శారద, గౌరవ అధ్యక్షులు ప్రభావతి, లక్ష్మీదేవి, నాగరాజమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్మీకిపురం : నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు



రాయచోటి : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

### అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు**

**రైల్వేకోడూరు :** అంగన్వాడీల వేతనాలు వెంటనే ప్రభుత్వం పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షులు రమాదేవి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి టోల్గేట్ సెంటర్ వద్దకు ర్యాలీగా వచ్చి మనవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. అంగన్వాడీల సమస్యల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజు నిరసనలో ఆయన పాల్గొని మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీని నీటి మీద రాతలుగా మిగిలాయని తెలిపారు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని ఇచ్చిన తీర్పును నేటికీ మన రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చలేదని హెల్పర్ల ప్రమోషన్లకు ఎటువంటి నిబంధన రూపొందించలేదని సెంటర్లో నిర్వహణకు అంగన్వాడీలే పెట్టుబడును పెట్టాల్సిన పరిస్థితికి నెట్టబడ్డామని పేర్కొన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా అనేక రకాలుగా చేసిన ఆందోళనలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించి పోలీసులతో అవమానించిందని ఈ నేపథ్యంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లు మూసివేసి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేతనాలను ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.శ్రీనివాసులు, యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రాధ, పద్మ, వెన్నెల, శిరీష, దుర్గ, వనజ, సుజాత, లీల పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లె : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు





కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయడమే కాక కేసుల సత్వర పరిష్కా రానికి ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థను పటిష్టం చేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్, పౌర హక్కుల సంఘం న్యాయవాది రెడ్డయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన న్యాయవ్యవస్థ ద్వారానే ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ధారించే అవకాశం ఉన్న ప్పుడే వారికి న్యాయం జరుగుతుందని అలా కాకుండా ఎలాంటి న్యాయ పరిజ్ఞా నం లేని రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులకు హక్కుల నిర్ధారించే చట్టాన్ని అమలు చేస్తే చిన్న సన్నకారు రైతులు ఆస్తులను కోల్పోయే ప్రమాదం ఉందని భూకబ్జాదారులదే రాజ్యం అయిపోతుందని వారన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుబాటులోకి వచ్చే విధంగా ప్రభుత్వాలు చేయాల్సిన అవసరం ఉందని అలా కాకుండా న్యాయ వ్యవస్థను అవమానపరిచే విధంగా రెవెన్యూ అధికా రులకు సర్వాధికారాలు వచ్చే విధంగా భూ హక్కుల చట్టాన్ని రూపుదిద్దడం సరైనది కాదని వారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, భారతీయ అంబేద్కర్ సేన పల్లం తాతయ్య, ఐ ఏ ఎల్ జాయింట్ సెక్రెటరీ ఖాదర్ బాషా, జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి అధ్యక్షులు రాజకుమార్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## వైసిపికి ఓటమి భయం పట్టుకుంది:'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో దొంగ ఓటర్లను చేర్చే ప్రక్రియ వైసిపి నాయకులు తెరలేపారని నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. బుధవారం పీలేరులో జరిగిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్టంలోని పటేల్‌వీధి, సరోజినివీధి, తిలక్‌వీధి, సుందర్‌రాజులువీధి, లక్ష్మీపురం, ఎర్రంరెడ్డిగుట్ట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి జగడం నరసారెడ్డి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తమ జిల్లాలో దొంగ ఓట్లను చేర్చడానికి ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ప్రత్యేక వ్యక్తులను నియమించుకున్నారని, అందుకు స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి సహదేవరెడ్డి అండగా నిలిచారని ఆరోపించారు. టిడిపి శ్రేణులు ఓటర్ల చేర్పుల కోసం ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించ కుండా, వైసిపి నాయకులు ఇచ్చిన తొలగింపు ఓట్ల జాబితా ఆధారంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను ఏకపక్షంగా తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి సాను భూతిపరుల ఓట్లను తొలగిస్తూ తప్పుడు ఓటర్ల జాబితా తయారీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో టిడిపి నాయకులు కోటపల్లి బాబురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డిబాషా, రామ్మూర్తి, అమర్నాథ్ రెడ్డి, శ్రీనాథరెడ్డి, లక్ష్మీ కర, రెడ్డప్ప రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, షౌకత్ పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, ఓబులు**

ప్రజాశక్తి -ఓబులవారిపల్లి

ఎపిఎండిసిలో పనిచేసే అవుట్‌సోర్సింగ్, ట్రైనీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీ, ఓబులు పేర్కొన్నారు. బుధవారం మంగంపేట బ్రాంచ్‌లో పోరాట కమిటీ జెఎసి యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వారు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపి ఎండిసి సంస్థ అభివృద్ధికి ఇళ్లను, భూములను త్యాగం చేసి సుమారు 15 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికులుగా పనిచేస్తూ ఉన్న వారిని పర్మినెంట్ చేయకుండా వీరి వద్ద వెట్టి చాకిరి చేయించుకోవడం చాలా దారుణమని మండిపడ్డారు, కార్మికులను పర్మినెంట్ చేయక పోగా జిఒ నెంబర్ 39 తీసుకవచ్చి దొడ్డి దారిన రాజకీయ నాయకులకు సంబం ధించిన 151 మందిని పర్మినెంట్ చేయాలని యాజమాన్యం, ప్రభుత్వం ఆలోచన చేయడం నిర్వాసిత కార్మికులకు ద్రోహం చేయటం తప్ప మరొకటి కాదన్నారు. భూములు కోల్పోయిన కార్మికులను, 10, 15 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి న్యాయం చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనంలో జరిగిన లోటుపాట్లు వెంటనే పరిష్క రించి అగ్రిమెంట్ చేసుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చిన నాటి నుండి నేటి వరకు రెండు ఇంక్రిమెంట్‌లు రావాలని, వెంటనే ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో యాజమాన్యం వారు వేసిన హస్కీ కమిటీ ప్రకారం కార్మికులకు మెరుగైన పేస్కేల్స్ అమలు చేయాలని, అర్హులైన రెగ్యులర్ కార్మికులకు ప్రమోషన్స్ ఇవ్వడం లేదని వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. త్వరగా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని లేకేంటే పోరాట కమిటీ జెఏసి ఆధ్వర్యంలో చేయు ఉద్యమానికి సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు ఇచ్చి వారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు పోరాట కమిటీ జెఎసినాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కందారపు మురళి

## విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల మాసా పేటలో బుధవారం విద్యార్థులకు ఉర్దూ భాష పై ప్రాజెక్ట్ వర్క్ నిర్వహిస్తే అందులో ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఉర్దూ మానిటరింగ్ అధికారి షేక్ మొహమ్మద్ హాషిం బహుమతులు అందించారు. మొదటిస్థానం ఐదవ తరగతికి చెందిన జి.హబ్స, ద్వితీయ, తృతీయ స్థానం నాలుగవ తరగతికు చెందిన జి.రుక్సాన, కె.సాలిహ అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ భాషను రెండో అధికార భాషగా ప్రభు త్వం ఆమోదం తెలిపిందని ప్రతి వక్క విద్యార్థి ఉర్దూ భాషను ఆదరించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ షేక్ నూర్ అహ్మద్, ఉపాధ్యాయులు ఫజ్లుల్లా సాహెబ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తప్పల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

ప్రజాశక్తి-రాయచోటి

ముసాయిదా ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, బుధవారం ఉదయం జంక్ ఓటర్ల జాబితా, ఒకే ఇంటి నెంబర్ మీద పది అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితాపై విసి ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ జంక్ ఓటర్ల తొలగింపులో, ఒకే ఇంటి నెంబర్ మీద పది అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితాను పరిశీలించి చర్యలను తీసుకోవాలన్నారు. జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఎన్నికల ప్రధాన అధికారితో మాట్లాడుతూ జిల్లాలో ఒకే ఇంటి నెంబర్ మీద 10 అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితా పెండింగ్లో లేవని, జంక్ ఓటర్ల జాబితాలో పరిశీలనలో ఉన్న మిగిలిన జాబితాను 16వ తేదీ లోపల పూర్తి చేస్తామని తెలిపారు. సమీక్ష అనంతరం జాయింట్ కలెక్టర్ ఎలక్షన్ సెల్ అధికారులకు తగు సూచనలు చేశారు.

## ఆరు వేల విద్యుత్ సర్వీసులు ఇచ్చాం : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి

నాలుగన్నరేళ్ల పాలనా కాలంలో రాయచోటి నియోజక వర్గంలో ఆరు వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించడం ఒక చరిత్ర అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటిలోని ఎపిఎస్‌పిడిసిఎల్ ఇఇ కార్యాలయంలో ఇఇ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి ఎడిలు, ఎఇలతో ఆయన విద్యుత్ సమస్యలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలో ఆరు వేలు వ్యవసాయ విద్యుత్ సర్వీసునలు, 24 గంటల పాటు విద్యుత్ సరఫరా తదితర అంశాలలో విజయాలు సాధించామన్నారు.ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కొరకు దరఖాస్తులు చేసుకున్న రైతుల వివరాలను ఆయన మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.మార్చిలోగా వెయ్యి వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందించడమే టార్గెట్స్‌గా పెట్టుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బిల్లులపై ఆరా తీశారు. ఏయే ప్రాంతాలలో లోఓల్టేజీ సమస్యలు వుండాయని ఆయన అధికారులను అడగ్గా, పెద్దగాలో ఓల్టేజీ సమస్యలు లేవని తెలిపారు. లైన్ షిఫ్టింగ్ పనులును త్వరితగతిన ప్రారంభించాలన్నారు.

## బిటి కళాశాలలో ముగిసిన ఆటల పోటీలు

**ప్రజాశక్తి-మదనపల్లి :** జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆటల పోటీలు ముగిసాయి. బుధవారం జరిగిన కబడ్డీ, టెన్నికాయిట్, వాలీబాల్, క్రికెట్, 100 మీటర్స్, 200 మీటర్స్ పరుగు పందాలు, మ్యూజికల్ చైర్స్, షాట్‌పుట్ లాంటి క్రీడల్లో పోటీలు నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ జి.ఆనంద్‌రెడ్డి ఆటల పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.శ్రీనివాసులు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీదేవి, డాక్టర్ సి.ఎస్ శైలజ, వైబ్‌సైట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.



గెలుపొందిన టీమ్‌తో నిర్వాహకులు

## హాకీ టోర్నీ విజేతగా కడప జట్టు

ప్రజాశక్తి-మదనపల్లి

పట్టణంలోని బిటి కళాశాల మైదానంలో మూడురోజులు పాటు జరిగిన బాల, బాలికల హాకీ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వసంత మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-14 హాకీ టోర్నమెంట్‌లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కబరిచారని అన్నారు. హాకీ టోర్నమెంట్‌లో ఫైనల్స్‌లో బాలుర విభాగంలో కడప జిల్లా జట్టు విజేతలుగా నిలువగా ద్వితయ స్థానంలో చిత్తూరు జట్టు నిలిచిందన్నారు. మూడు, నాలుగు స్థానాలలో విశాఖపట్నం, ప్రకాశం జిల్లాల జట్లు నిలిచారని తెలిపారు. బాలికల విభాగంగాలో కూడా కడపజిల్లా జట్టు విజేత నిలిచిందని, ద్వితీయస్థానంలో విశాఖపట్నం జట్టు నిలిచిందని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయభారతి స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సేతు, శ్రీనివాసరావు, పిఇటిలు పాల్గొన్నారు.

## సామాన్యులను వేధించిన యాత్ర :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలో వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బస్సు యాత్ర సామాజిక సాధికారత బస్సు యాత్ర కాదని, సామాన్యులను వేధించిన యాత్ర అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పేర్కొ న్నారు. బుధవారం బత్యాలభవన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో విద్యా దీవెన పథకానికి అంబేద్కర్ పేరు పెడితే ఆ పేరును తొలగించి జగన్ విద్యాదీవెన అనే పేరు పెట్టుకుని మళ్ళీ సామాజిక సాధికారత యాత్ర పేరుతో దళితులను, ఎస్‌టిలను, మైనా ర్టీలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజంపేటలో వైసిపి నాయకుల బల నిరూపణ కోసం రాజంపేట పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి, డ్వాక్రా మహిళలను, పాఠశాలలో చదువుతున్న చిన్నారులను, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, సామాన్య ప్రజలపై బలవంతంగా స్థానిక వాలంటీర్ల ద్వారా ప్రయివేట్ బస్సులతో జనాన్ని తరలించి యాత్ర విజయవంతమైందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుపాన్ వల్ల రైతులు సాగు చేసిన పండ్లతోటలు నేలకొరిగి కోలుకోలేక వారు కంటతడి పెడుతుంటే అవేమీ పట్టించుకోకుండా, వారికి సహాయ సహకారాలు అందించకుండా యాత్రల పేరుతో ప్రజలను ఇబ్బందులకు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను పరామర్శించకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల వారిని అందలం ఎక్కిస్తున్నామని డప్పులు కొట్టుకోవడం దారుణమన్నారు. ప్రజా సాధికార యాత్ర వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అది కేవలం వైసిపి శవయాత్ర అని టిడిపి నాయకులు మేడాబాబు విమర్శించారు. తమ కార్యాలయంలో మేడా బాబు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యాత్ర కోసం ప్రభుత్వ, ప్రయివేట్ వాహనాలను వినియోగించి అడ్డగోలుగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో జనసేన పార్లమెంట్ ఇన్‌ఛార్జి సయ్యద్ ముకరంచాన్, ఆదిశేషారెడ్డి, ధనుంజయ నాయుడు, రాము పాల్గొన్నారు.



బి.కొత్తకోట : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కమిషనర్, వైసిపి నాయకులు

## సంక్షేమ పథకాలే వైసిపికి బలం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-ములకలచెరువు**

వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేస్తాయని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సోంపల్లిలో ఆంధ్రకకు మళ్ళీ ఎందుకు సీఎంగా జగన్ కావాలి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి చారిత్రాత్మకమని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి కోసం తిరిగి వైసిపి ప్రభుత్వామే రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపిపి సాయిలీలా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు జయచంద్రకుమార్, చిన్నమేకల వెంకటరమణారెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైసిపి పట్టణం అధ్యక్షులు సిఆర్.చిన్నికృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నాలుగో సచివాలయంలో నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్ మనోహర్ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించే బోర్డును కమిషనర్ మనోహర్‌చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగోవ సచివాలయంలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.32,65 కోట్ల మేర లబ్ది చేకూరడం జరిగిందన్నారు. వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా మాట్లాడుతూ మాటమీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికీ 98 శాతం నెరవేర్చారని చెప్పారు. కులం,మతం,ప్రాంతం,పార్టీ చూడమని ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందేవిధంగా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సచివాలయం కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గెలిపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జీవి రామకృష్ణ,అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, ఆర్ఐ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, వెల్ఫేర్ విష్ణుప్రియ, సెక్రటరీ లలిత, విఆర్ఒ హైదర్, ఇంజనీర్ అసిస్టెంట్ రాజశేఖర్, కన్వీనర్ లక్ష్మి, ఒకటవ సచివాలయం కన్వీనర్ చాంద్‌బాషా పాల్గొన్నారు.

## విద్యార్థులచే పార్టీ జెండాలు పట్టిస్తారా?

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

రాజంపేట పట్టణంలో వైసిపి నేతలు చేపట్టిన ప్రజా సాధికారత బస్సుయాత్రలో పుస్తకాలు పట్టాల్సిన విద్యార్థులచే వైసిపి జెండాలు పట్టించడం దారుణమని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం టిఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా మేనిఫెస్టో ప్రకారం ఐదు సంవత్సరాలు ఇవ్వాల్సిన అమ్మ ఒడి పథకంపై మాట తప్పి మూడు సంవత్సరాలకు కుదించారని అన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం విద్యార్థులచే పార్టీ జెండాలు మోపించి వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఇఒ స్పందించి బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## కరెంటు కాలనీలో వీధిదీపాల సమస్య

### - కమిషనర్ చొరవతో పరిష్కారం

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**



విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

పట్టణ పరిధిలోని కరెంటు కాలనీలో విద్యుత్ స్తంభాలకు వీదుదీపాలు ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులు కనె క్షన్‌కు ఇవ్వకుండా మరచిపోయారు. విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో స్థానికులు కమి షనర్ మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ వెంటనే స్పందించి బుధవారం రెండు గంట ల్లోపూ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఒక్కరోజులో కరెంట్ కాలనీలో వీది. లైట్ల సమ స్యను పరిష్కరించడంతో కాలనీ వాసులు కమిషనర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వాటిని సత్వ రం పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

## అయ్యప్ప భక్తులకు మెడికల్ కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-గాలివీడు**

ఆమీన్ మెడికల్ స్టోర్ యజమాన్యం మండలంలో కుల మతాలకు అతీతంగా శబరిమల యాత్ర వెళ్లే అయ్యప్పభక్తులకు మెడికల్ కిట్టు అందజేయడం అభినందనీయమని ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం గాలి వీడు నుంచి అయ్యప్ప నాలుగు బస్సులలో శబరిమల యాత్రకు బయలుదేరే భక్తాదులకు మెడికల్ కిట్లు అందించారు. కార్యక్రమంలో కసిరెడ్డి వెంకటశివరెడ్డి ఎస్‌కె.నిజాముద్దీన్, డిష్ మధు, సుబ్బారెడ్డి, రామంజులు , నరసారెడ్డి, అమీన్ జైద్, వెంకటస్వామి పాల్గొన్నారు.

## చిన్నారులకు టీకాలు తప్పనిసరి

**ప్రజాశక్తి-కంభంవారిపల్లి**

మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొరకాయలపేట, వగళ్ల గ్రామాల్లో నిర్వహించిన 'మిషన్ ఇంద్రధనస్సు' వ్యాక్సినేషన్ సెషన్స్‌ను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వను, సెషన్ నిర్వహణకు అవసరమైన ఇతర సామగ్రిని, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ అర్హులైన పిల్లలందరికీ తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసు కోవాలని, పిల్లల తల్లిదండ్రులకు అవగా హన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవై డర్స్ చంద్ర మైత్రి సుధ, లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్త రహీనాబేగం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్య సేవలందించాలి

**ప్రజాశక్తి-తంబళ్లపల్లె**

గ్రామీణ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని డిసిహెచ్ఎస్ డేవిడ్‌సుకుమార్, డి ఎంఅండ్‌హెచ్ఒ కొండయ్యలు కోరారు. బుధవారం స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిని వారు సందర్శించారు. ఆస్పత్రి పరిసరాలు అందులోని విభాగాలను పరిశీలించారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరుపై మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేసినాచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్లు తేజశ్రీ, విక్రాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టర్ వెంకటరామయ్యతో మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-మదనపల్లి**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆర్‌డిఒ ఎం.ఎస్.మురళీ పేర్కొన్నారు. బుధవారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడారు. యువతను మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నారు అన్నారు. ఒకసారి మత్తుకు అలవాటు పడితే అది మరణంతో సమానమని, విద్యార్థులకు ఎంతో అందమైన జీవితం ఉందని దాన్ని ఆస్వాదించేందుకు తప్పటడుగు వేయొద్దని సూచించారు. మాదకద్రవ్యాల అరికట్టడం అందరి చేతిలో ఉందని అన్నారు. ఒక్కసారి మత్తుకు అలవాటు పడితే మత్తు ముంచేస్తుందని, దీని బారిన పడి ఎంతో మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పట్టించు కోక పోడం, ఉద్యోగ సమస్య వంటివి యువత మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చని అన్నారు. చిన్న వయసులోనే పిల్లలు మత్తుకు అలవాటు పడి జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. మదనపల్లె సిఐ శివాంజినేయులు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతరం భవిష్యత్తును నాశనం చేస్తోన్న వాటిలో మాదక ద్రవ్యాలు ఒకటని, పోలీసు శాఖ ఎంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ మాదకద్రవ్యాల సరఫరా మాత్రం ఆగడంలేదని అన్నారు. సరదాగా సిగరెట్లు, మద్యంతో మొదలవుతూ డ్రగ్స్ తీసుకోవడం వరకు ఇది దారితీస్తోందని, డ్రగ్స్ మనకు మనం మన జీవితాల్లోకి ఆహ్వానించుకునే మహమ్మారి అని అన్నారు. కళాశాలలు, విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధక కమిటీల ను ఏర్పాటు చేసినట్లు, విద్యార్థుల్లో చైతన్యం తెచ్చి మాదక ద్రవ్యాల ను అరికట్టడానికి యువత సకరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ అధ్యక్షులు ద్వారకానాథ్, కురబలకోట తహశీల్దార్ భీమేశ్వరరావు, ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, ముదివేడు ఎస్ఐ ముబీన్‌తాజ్, ఎంపిడిఒ దిలీప్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కమల్ బాషా, డాక్టర్ తులసీరామ్‌నాయుడు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మురళి

# సమస్యల పరిష్కారం కోసమే 'జగనన్నకు చెబుదాం' : ఎమ్మెల్యే



ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

**ప్రజాశక్తి-తంబళ్లపల్లి**

మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జిల్లా స్థాయి అధికారులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. మదనపల్లి ఆర్‌డిఒ మురళి, విఆర్ఒ రాఘవేంద్ర, జిల్లా డిసి వెల్ఫేర్ ఆఫీసర్ స్కందప్పలు ప్రజల నుంచి వచ్చిన 88 సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, సింగల్ విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులందరికీ పరిహారం

**జిల్లాలో 15,593 హెక్టార్లల్లో పంట నష్టం**
**కేంద్ర కరువు బృందం సభ్యులు పంకజ్ యాదవ్**



రైతులతో మాట్లాడుతున్న కేంద్రం కరువు బృందం సభ్యులు

**ప్రజాశక్తి-రాయచోటి**

పంటనష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లాలోని బి.కొత్తకోట, తంబళ్లపల్లె, గుర్రంకొండ, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, మండలాలలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్‌టీం సభ్యులు డాక్టర్ కె.పొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్ శంక్లలు కరువు వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్‌లీడర్ పంకజ్ యాదవ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఈ ఏడాది కరువు వల్ల15,593 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు నివేదికలు అందాయని అన్నారు. వేరుశనగ, వరి, మొక్కజొన్న, కంది పంటలకు నష్టం వాటిల్లిందని ఇందులో ఎక్కువగా వేరుశెనగకు పంట నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. కరువు బృందం పంట నష్టానికి గల కారణాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు. పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ తప్పకుండా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇక్కడ ఉన్న రైతులందరూ ఏఏ పంటలు ఎన్ని ఎకరాలలో వేసి నష్టపోయారో స్పష్టంగా తెలియజేయాలన్నారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లో కరువు బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మండలం, ఎర్రసానిపల్లె సర్పంచ్ వీరభద్రయ్య మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో ఈసారి తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో వేరుశనగ పంటకు ఎక్కువగా నష్టం వాటిలిందన్నారు. ఇక్కడ అందరూ చాలా పేద రైతులు ఉన్నారని పంట వేసి నష్టపోయిన రైతులందరికీ తప్పకుండా నష్టపరిహారం వచ్చేటట్టు చూడాలని కరువు బృందం సభ్యులకు సూచించారు.తంబళ్లపల్లె మండలం, పంచాలమర్రి గ్రామానికి చెందిన రైతు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో ఎక్కువగా పారి రైతులు ఉన్నారని ఈసారి 50 శాతం కూడా పశువులకు దాన అందలేదన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మురళి, సిపిఒ చంద్రనాయక్, వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, పశుసంవ ర్ధక శాఖ జెడి గుణశేఖర్‌పిల్లై, ఉద్యానశాఖఅధికారి రవిచంద్రబాబు, తంబళ్లపల్లె మండలం వ్యవసాయ అధికారులు రమేష్, రమణయ్య, వ్యవసాయ శాఖ ఎంటి లు వెంకట జ్యోతి, సునీత, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** మండలంలో బుధవారం కేంద్ర కరువు బృందం డాక్టర్ కెపొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్, సెంట్లల గుండ్లపల్లె, ఎద్దులవారిపల్లె, పంచాయతీలలో పర్యటించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతులు ఖరీఫ్ సీజన్లో పెట్టుబడులు పెట్టి నష్టపోయామని ప్రతి ఖరీఫ్ సీజన్లో నష్టపోతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసిన శంకర్ రెడ్డి ఎకరాకు సుమారు 25 నుంచి 27 వేల వరకు ఖర్చు చేసి సాగు చేస్తే జులై ఆగస్టు నెలలో పూర్తిగా వర్షాలు లేక వేరుశనగ పంటతోపాటు ఉద్యానవన పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ఎకరాకు ఒకటి నుండి మూడు బస్తాల వరకు మాత్రమే నాసిరకం కాయలు వచ్చాయని దీంతో ఎకరాకు 20 నుంచి 22 వేల వరకు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు బృందం అధికారులు అగ్రికల్చర్ పశు సంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, ఎన్ఆర్ఏజిఎస్, అధికారులతో చర్చించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుండ్ల పల్లెలో 581 జాబ్ కార్డులు ఉండగా 541 మంది ఎద్దుల వారి పల్లిలో 251 జాబ్ కార్డులు ఉండగా 239 పనుల్లో పాల్గొని 50 శాతంపనిని 50 రోజుల పని దినాలు పూర్తి చేసినట్టు ఏపీ డి మధుబాబు తెలిపారు. ఉపాధి కూలీల అదనపు పని దినాలు కల్పించాలని కరువు బృందం అధికారులను మొరపెట్టుకున్నారు. మీరు వెంట మదనపల్లి ఆర్డీవో మురళి, వ్యవసాయ శాఖ ఏడి దీక్షకుమారి, ఏవో రమణ కుమార్, ఝాన్సీ, సర్పంచ్ మౌలాలి, వాటర్షెడ్ చైర్మన్ నరసింహారెడ్డి, భద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైసిపి ఎజెండా :'చింతల'

**కలికిరి :**పేదల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండలంలోని సంద్రావారిపల్లి గ్రామపంచాయతీలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి పేద ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో చేరివేయడం ఒక జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని అన్నారు. గతంలో ధ్రువ పత్రాలు కోసం దాదాపు 20 నుంచి 30 కిలోమీటర్లు పోయి రెండు, మూడు రోజులు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం గ్రామంలోని సచివాలయం ఏర్పాటు చేసి వివిధ రకాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. జగనన్న సురక్ష ఆరోగ్యాన్ని ఏర్పాటు చేసి ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పాలన కోసం మరల సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, నల్లారి శ్రీకర్‌రెడ్డి, వేంపల్లి బావాజీ, రత్న శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేషనల్ హైవే నిర్మాణం కోసం సంతకాల సేకరణ

**ప్రజాశక్తి -రామసముద్రం**

మదనపల్లి నుంచి రామసముద్రం మీదుగా కేవలం 50 కిలోమీటర్లు దూరంలో ముళబాగల్ టౌన్‌కు రోడ్డు సదుపాయం ఉన్నా గత పాలకులు పట్టించుకోక పోవడంతో నేటికి ప్రజలు, వాహనదారులు,ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, చెంబకూరు గ్రామంలో జాతీయ బ్యాంక్ నిర్మాణం చేపట్టాలని రాచపల్లి కృష్ణమూర్తి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నుంచి పుంగనూరు మీదుగా ముళబాగల్ టౌన్ నేషనల్ హైవే 4 చేరడానికి వంద కిలోమీటర్ల దూరం పడుతుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలచుకుంటే ఈ సుదూర ప్రాంత సమస్యను అధిగమించడానికి చెంబకూరు మీదుగా ముళబాగల్ టౌన్ చేరుకోవడానికి కేవలం 50 కిలోమీటర్ల దూరం పడుతుందని ప్రజల విన్నపాన్ని పరిశీలించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు. అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రజల అభిప్రాయాలను ఏకీభవించి నేషనల్ హైవే లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ మంత్రి కార్యాలయనికి సంతకాల సేకరణ పత్రాలను అందించనున్నట్లు తెలిపారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**

లక్కిరెడ్డిపల్లి సబ్‌పోస్ట్‌ఆఫీస్ ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని బుధవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు ఈ సందర్భంగా మండల గ్రామీణ తపాల ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు హరినాథమూర్తి మాట్లాడుతూ తపాల ఉద్యోగులకు పెన్షన్‌తో పాటు అన్ని రకాల అలివేన్స్ వర్తింప చేయాలన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ ఐదులక్షలు, గ్రాడ్యుటీ ఐదులక్షలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. 12,24,36, సంవత్సరాలు సర్వీస్ గల తపాల ఉద్యోగులకు ప్రమోషన్లు వర్తింపజే యాలన్నారు. తపాల ఉద్యోగులు సెలవు పెట్టినప్పుడు వర్క్‌లోడ్‌కు సంబం ధం లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తపాల సంఘం ఉపాధ్య క్షుడు వెంకట రమణ, బిపిఎంలు పవన్‌కుమార్, నితిన్, మహాదేవి పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.20 లక్షలు పోగొట్టుకున్న అర్చకుడు

**రాజంపేట అర్బన్:** పట్టణం లోని ప్రముఖ శివాలయం పూజారి కుమారుడు భరత్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడి రూ.20 లక్షలు రూపాయలు పోగొట్టినట్లు తల్లి కామేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి పట్టణంలో ఎవరు డబ్బులు ఇవ్వవద్దని తెలిపారు. అతను తమ పేర్లు చెప్పి ఆరోగ్యం బాగాలేదని అందరి దగ్గర అప్పులు చేశాడని, ఇక నుంచి తమ పేరు చెప్పి తీసుకున్నట్లయితే తమకు ఎలాంటి సంబంధం లేదని అతని తల్లి విలేకర్ల సమావేశంలో తెలిపారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ

**రాజంపేట అర్బన్ :** మార్షల్ ఆర్ట్స్ సాధనతో ఆత్మరక్షణ, ఆరోగ్యం, శారీరక ధృడత్వంతో పాటు ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవచ్చునని ఊటుకూరు ఎంపిటిసి నాగచంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఈనెల 9,10వ తేదీలలో బెంగుళూరులో జరిగిన జాతీయస్థాయి తేక్వాండో పోటీలకు రాజంపేట నుంచి ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. మంగళవారం జిఎంసి కల్యాణమంటపంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో క్రీడాకారులకు నాగ చంద్రశేఖరరెడ్డి చేతులు మీదుగా పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదుగురు క్రీడాకారులు పోటీలలో పాల్గొని ఐదు పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించి రాజంపేటకు, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని ప్రశంసించారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, తద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చునని సూచించారు. అకాడమీకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అకాడమీ గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ సబ్ జూనియర్ కైరోగి, పోంసాయి విభాగాలలో ఎస్.కౌశిక్ సాయి, కె.బాలాజీ, బి.కౌశిక్‌లు స్వర్ణ పతకాలు, బి.సాయి పవన్, రేశ్వంత్‌రెడ్డిలు రజత పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ కె.గంగారాం, కే.నాగరాజ, చంద్రశేఖర్, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన క్రీడాకారులతో నాగచంద్రశేఖర్‌రెడ్డి



కాలువల నుంచి రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు, చెత్తాచెదారం

## మురుగుతో అవస్థలు

**ప్రజాశక్తి-గాలివీడు**

మండల కేంద్రమైన గాలివీడు పట్టణంలోని రవిచంద్రస్కూల్ వీధిలో కాలువల్లో మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మురుగునీరంతా కాలువల వెంబడి పోకుండా నీరు ఎక్కువైపోయి రోడ్డుపై ప్రవహిస్తోందని వాటి నుంచి వచ్చే దుర్గాంధాన్ని భరించలేక పోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో గేటు నుంచి బస్టాండ్ వరకు రోడ్డు ఇరువైపులా మురికి కాలువలు ఉన్నాయి. మురుగు కాలువలపై దుకాణాలు, అంగళ్లు ఏర్పాటు చేయడంతో కాలువల్లో ఉన్న మురుగుకు తొలగించలేక పోతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముగురునీటి కాలువలను శుభ్రం చేయించి మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



భూమిపూజ చేస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

## రామాలయానికి భూమిపూజ

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

మండలంలోని ఉర్లగట్టుపోడు వైఎస్ఆర్‌నగర్‌లో నూతన రామాలయ నిర్మాణానికి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సర్పంచ్ గోపి, బాబు, ఎంపిటిసి బండారుమల్లి పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్

**ప్రజాశక్తి-రామసముద్రం**

మండలంలోని గంపనపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ పర్యటించారు. మిచౌంగ్ విపత్తుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పాలన అప్పు చేసి పప్పు కూడు అనే చందంగా వుందని విమర్శించారు. పరిశ్రమలు, ఉద్యోగాలు కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజబాబు, పి మర్రినంజే గౌడ, బి రామాంజులు, పి మంజునాథ, బి వెంకటరమణ, బి వెంకటరెడ్డి, కర్ణ, రవి, విజయ్, సింగం రామకృష్ణా రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కిసాన్ రైతు సంఘం నాయకులు గంగిరెడ్డి, మండల అధ్యక్షులు ఖాదర్ బాషా పాల్గొన్నారు.



ఎపిఒకు వినతిపత్రం ఇస్తున్న రామచంద్రారెడ్డి

## 18న కలెక్టరేట్ ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నా

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లు రాష్ట్ర స్థాయి యూనియన్ పిలుపు మేరకు ధర్నాకు దిగుతున్నందున బుధవారం ఎంపిడిఒ, ఎపిఒకు వినతి పత్రం సమర్పించినట్లు యూనియన్ నాయకులు రామచంద్రారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత , మండేస్ విధానం రద్దు తదితర డిమాండ్ సాధనకై రాష్ట్ర యూనియన్ నాయకులు రెండు రోజుల ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈనెల 18న కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాకు వెళుతున్నామని పేర్కొన్నారు. జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లతో కలసి వెళుతున్నట్లు తెలిపారు. రెండు రోజులు ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరుకారని వినతిపత్రం ద్వారా తెలియజేశామన్నారు.

## సాయి కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన

**రాయచోటి :** రాయచోటిలో శ్రీ సాయిఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సివిల్స్, పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కెపివి. సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత సర్వీసుల విజేత, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మల్లవ రపు బాలలత హాజరవుతున్నారని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలలో, పబ్లిక్ పరీక్షలలో ఉన్న భయాన్ని సందేహాలను అపోహలను నివృత్తి చేసుకొనుటకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాయచోటి పరిసర ప్రాంతాల నుంచి ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తు న్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**పెనగలూరు :** పరిధిలోని కట్టవారిపల్లి గ్రామపంచాయతీలో జడ్‌పిహైస్కూల్లో ప్రధానోపాధ్యానిగా పని చక్రంపేటకు బదిలీ అయిన గోపాలక్రిష్ణను బుధవారం కట్టావారిపల్లి గ్రామ పెద్దలు దుగ్గిన ఈశ్వరయ్యనాయుడు, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాషా, మహేంద్ర, సుదర్శన్ ప్రమీల, శ్రీవాణి, పరిమళ, పద్మజ, జయలక్ష్మి, రాజేశ్వరి, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఇసుక టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-పీలేరు**

ఇసుక టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం రాత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో తెల్ల పంచి తెల్ల షర్టు ధరించిన ఓ వ్యక్తిని టిప్పర్ వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడిక్కటే మృతి చెందారని తెలిపారు. మృతుడి ఆనవాలు లభించలేదని, మృతుని వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రమాదవశాత్తూ భవన నిర్మాణ కార్మికుడు..

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని ఆర్. వడ్డిపల్లి గ్రామానికి చెందిన దేరంగుల వెంకటసుబ్బయ్య (50) ప్రమాదవశాత్తు మరణించినట్లు స్థానిక ఎస్ఐ రఘురాం తెలిపారు. రోజువారి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటసుబ్బయ్య రోజు మాదిరే ఉదయాన్నే భవన నిర్మాణ పనుల నిమిత్తం పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కిందపడ్డారని తెలిపారు. వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.